VEGA JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

కలం కౌంటర్
KALAM COUNTER TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 327
పేజీలు : 4 వెల రూ.4/-
Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor
ఆదివారం 17 మే 2026

# పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు

- మూడేళ్లలో నేరడి బ్యారేజ్ పూర్తి
- స్వచ్ఛాంధ్ర కోసం ఆపరేషన్ క్లీన్ స్వీప్
- స్వచ్ఛ పథంతో రహదారులు శుభ్రం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- జిల్లాలోనూ 4 వాహనాల కాన్వాయ్‌తో సీఎం ప్రయాణం






**నరసన్నపేట,కలంకౌంటర్** : గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధిపై వేటు పడిందని, ప్రజా ప్రభుత్వంలో ఉత్తరాంధ్ర నుంచి వలసలు వెళ్లకుండా ఉత్తరాంధ్రకే వలసలు వచ్చేలా సంకల్పం తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర తో పాటు రాయల సీమ కోస్తా జిల్లాల అభ్యర్థులు అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రోజుకు ఓ డ్రామాతో వచ్చే వారితో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మళ్లీ రాష్ట్రంలో వైకుంఠపాళి వద్దని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలోని తామ్రపల్లిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రజా వేదిక సభలో పాల్గొని ముఖ్యమంత్రి ప్రసంగించారు. “రాష్ట్రం పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టాం. స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ అర్బన్ ప్రాంతాల్లోని రహదారులను శుభ్రపరిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని అర్హులకు స్వయంగా పింఛన్లు అందించడం ద్వారా ఎంతో ఆనందం కలుగుతోంది. పేదరికం లేని సమాజం , ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. పిల్లలే సంపద అని పిలుపునిస్తున్నాను. అందుకే మూడు, నాలుగో సంతానానికి ప్రోత్సాహకం అందించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. మూడో సంతానానికి 30 వేలు, నాలుగో సంతానానికి 40 వేలు ప్రోత్సాహకం ఇస్తాం. అంగన్వాడీలను బలోపేతం చేస్తున్నాం. తల్లికి వందనం కింద రూ. 15 వేలు ఆర్థిక సాయం చేస్తున్నాం. రీ సర్వే ద్వారా భూముల రికార్డులు ప్రక్షాళన చేస్తున్నాం. ఎవరూ ట్యాంపరింగ్ చేసే అవకాశం లేకుండా ఆధునిక టెక్నాలజీని వినియోగించి పట్టదారు పాస్ పుస్తకాలను ముద్రించి అందిస్తున్నాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో ఎక్కడా భూ తగాదాలు లేకుండా చేసే బాధ్యత తీసుకుంటామని” ముఖ్యమంత్రి చంద్రబాబు

- 2లో

# జన్మదిన వేడుకలు



**కర్నూలు,కలంకౌంటర్** : మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినకాశీ అన్నపూర్ణ సత్రం చైర్మన్ భవనాశి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బచ్చు విలాస్, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు భవనాశి మహేష్, ఏపీ ఆర్యవైశ్య మహాసభ ఐ టి వింగ్, మెంబర్ షిప్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ చక్కా సూర్యప్రకాష్ (నాని) తదితరులు.



# టీజీ వెంకటేష్ జన్మదినోత్సవ వేడుకలు





**కైకరం (ప. గో. జిల్లా),కలంకౌంటర్** : మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదినోత్సవం సందర్భంగా కైకరం గ్రామంలో నిర్మించిన కాలువ రేవు నిర్మాణానికి టీజీ వెంకటేష్ కాలువ రేవు గా నామకరణం చేసి ప్రారంభించిన ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కోనా శ్రీనివాసరావు. పేద మహిళలకు చీరెలు పంపిణీ,మజ్జిగ పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి టీజీ వెంకటేష్ పట్ల అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో ఐ వి ఎఫ్ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు కోనా హనుమాన్ బాబు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.









# పెట్టుబడులతో ఉత్తరాంధ్రకే వలసలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు.

**సగర్వంగా స్వచ్ఛత వైపు అడుగులు..** "17 నెలలుగా మనం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించుకుంటున్నాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేస్తున్నాం. పరిసరాలు, పరిశుభ్రత విషయంలో మార్పు కనిపిస్తోంది. మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే మన అలవాట్లు మారుతాయి. అలవాట్లు మారితే సమాజం మారుతుంది. సమాజం మారితేనే స్వచ్ఛాంధ్ర సాకారం అవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం మన తలసరి ఆదాయం రూ. 3 లక్షలు. దీన్ని రాబోయే 22 ఏళ్లలో రూ. 54 లక్షలు చేయాలనే దిశగా ముందుకెళ్తున్నాం. పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు పీ4 తీసుకొచ్చాం. పైన ఉండే 10 శాతం మంది కింద ఉండే 20 శాతం మందిని ఆర్థికంగా పైకి తీసుకు రావాలి. 2047 నాటికి మనదేశం ప్రపంచంలోనే నెంబర్ వన్ గా నిలుస్తుంది. ఆ దిశగా ప్రదాని మోదీ ముందుకెళ్తున్నారని" సీఎం చంద్రబాబు అన్నారు.







**జూన్ నాటికి 100 శాతం చెత్త శుభ్రం..** "ప్రజా ప్రభుత్వం వచ్చాక 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేశాం. ఈ 23 నెలల్లో 121 లక్షల టన్నుల చెత్త తొలగించాం. జూన్ కల్లా వందశాతం పూర్తవుతుంది. డోర్ టు డోర్ కలెక్షన్ ద్వారా ప్రతీ రోజూ పట్టణాల్లో 7,527 టన్నులు, గ్రామాల్లో 1,430 టన్నుల చెత్తను సేకరిస్తున్నాం. రూ.1,254 కోట్లతో 6 వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టులు 6 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. చెత్త ప్రాసెసింగ్ కోసం రూ.603 కోట్లతో 107 ఇంటిగ్రేటెడ్ ప్లాంట్లు సిద్ధం చేస్తున్నాం. ఇవి అక్టోబర్ నాటికి అందుబాటులోకి వస్తే డంపింగ్ యార్డ్ అనేదే ఉండదు. నెట్ జీరో క్యాంపస్ లో భాగంగా హాస్టళ్ల నుంచి వ్యర్థాలు లేకుండా ప్రణాళిక చేశాం, ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ఉత్పత్తి, కిచెన్ గార్డెన్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, కంపోస్టింగ్, వాటర్ టెస్ట్ కిట్స్, ముస్తాబు వంటివి అమలుచేస్తున్నాం. ప్రతీ నెలా 10, 20 తేదీల్లో ఈ-వ్యర్థాలు సేకరిస్తున్నాం. చెత్త సేకరణకు 200 ఈ-ఆటోలు వినియోగిస్తున్నాం. ఈ నెలాఖరు కల్లా కొత్తగా 5,000 పుష్ కార్ట్స్, 12,000 ట్రై సైకిళ్లు తెస్తాం. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతం గ్రీన్ కవర్ ఉంది. 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నాం. ఇప్పటికి 47 లక్షల కేజీల చెత్తను సేకరించి రూ.8 కోట్ల విలువైన నిత్యావసరాలు ఇచ్చారు. కొత్తగా గ్రీన్ షాప్స్ ను ప్రారంభించాం. ప్రజలే అక్కడికి వెళ్లి ప్లాస్టిక్, ఐరన్ వంటి వ్యర్థాలను ఇచ్చి...వస్తువులు పొందవచ్చు. వావ్ పేరుతో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. నెల్లూరు, అనకాపల్లి, చిత్తూరులలో సర్క్యులర్ ఎకానమీ పార్కులు నిర్మిస్తున్నాం. నేటి నుంచి 50 ప్లాస్టిక్ వ్యర్థ యూనిట్లు వస్తుండగా మరో 210 యూనిట్లు జూన్‌కి అందుబాటులోకి తెస్తామని" ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

**రాష్టానికి మరిన్ని అవార్డులు రావాలి..** "మన ఇల్లే కాదు. చుట్టూ ఉన్న పరిసరాలు, మన రహదారులను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గతంలో నేను పాదయాత్ర చేసినప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ఊరి చివర్లో ఎక్కడ చూసినా చెత్తా-చెదారం కనిపించేది. అప్పుడే రహదారులను పరిశుభ్రంగా మార్చాలని నిర్ణయించుకున్నాను. అందుకే స్వచ్ఛపథం పేరిట ఇప్పుడు కార్యక్రమం చేపడుతున్నాం. రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మురుగునీరు వ్యర్థాలు పొంగిపొర్లకుండా మ్యాజిక్ డ్రైన్లను నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను కూడా మనం వాడకుండా నిషేధం విధించుకోవాల్సిన అవసరం ఉంది. అత్యుత్తమ విధానాలను అనుసరించటం ద్వారా రాష్ట్రంలోని పంచాయితీలకు జాతీయ స్థాయి అవార్డులు వచ్చాయి. కందులవారి పల్లె, చిత్తూరు జిల్లా, కాణిపాకం ఇలా వేర్వేరు పంచాయితీలు అత్యుత్తమ పనితీరు కనబరచడం ప్రభుత్వం చేస్తోన్న కృషికి దక్కిన ఫలితంగా భావిస్తున్నాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిర్వహించే ఈ శాఖలో జాతీయ స్థాయిలో 8 అవార్డులు వచ్చాయి. మరిన్ని అవార్డులను రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు దక్కించు కోవాలని కోరుతున్నాను. ఇవాల్టి నుంచి ఆపరేషన్ క్లీన్ స్వీప్ రాష్ట్రంలో ప్రారంభం అవుతుంది. నెలరోజు పాటు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపడతాం. నాలుగు వారాల పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. మున్సిపాలిటీలు కూడా స్వచ్ఛతా అవార్డులు దక్కించుకుంటాయని ఆకాంక్షిస్తున్నానని" ముఖ్యమంత్రి తెలిపారు.

**అధికారం అంటే విధ్వంసం కాదు..** "శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ప్రతి ఒప్పందం కార్యరూపం దాల్చుతోంది. వీటి ద్వారా రానున్న రోజుల్లో 24 లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిన్ననే పుట్టపర్తిలో డిఫెన్స్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకున్నాం. కేవలం 36 రోజుల్లో అనుమతులు తెచ్చి, భూములు ఇచ్చి దేశం గర్వించే డిఫెన్స్ ప్రాజెక్టును సాధించడం మన ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనం. అధికారం అంటే విధ్వంసం కాదు. ప్రజల జీవితాలు మార్చే అవకాశం అని నమ్ముతున్నాం. అధికారం అంటే విశాఖకు గూగుల్ తేవడం, అమరావతికి క్వాంటం తేవడం, సీమకు డిఫెన్స్ ప్రాజెక్టు తేవడం. ఇకపై ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు..ఉత్తరాంధ్రకే వలస వస్తారు దేశంలో ఎక్కడికి పోయినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఐటీ కంపెనీలు, డాటా సెంటర్లతో ఉత్తరాంధ్ర దశ మారుతుంది. సాగునీటి ప్రాజెక్టులతో దిశ మారుతుంది. దాదాపు రూ.1 లక్ష కోట్లతో రిలయన్స్ కూడా డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలతో పాటు ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రెన్యూపవర్ గ్రీన్ ఎనర్జీ వంటి ప్రముఖ కంపెనీలు ఉత్తరాంధ్రలో అడుగుపెట్టాయి. జూలైలో భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించుకుంటున్నాం. శ్రీకాకుళం జిల్లాకు మరో ఎయిర్ పోర్టు తీసుకువస్తాం. పలాసలో కొత్త ఎయిర్ పోర్ట్ ను కూడా త్వరలో నిర్మాణం చేపడతాం. మూలపేట పోర్టు ఉత్తరాంధ్రకే అడ్వాంటేజ్ అవుతుంది. ఈ ఏడాదిలోనే మూలపేట పోర్టును ప్రారంభిస్తాం". అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

**శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేస్తాం..** "రాష్ట్రంలో ఎక్కువ జాతీయ రహదారి, సముద్ర తీరం, నీరు, తెలివైన ప్రజలు ఉండే జిల్లా శ్రీకాకుళం. కానీ అభివృద్ధిలో వెనుకబడింది. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేస్తాం. ఉత్తరాంధ్ర ఇన్ఫ్రా ప్రాజెక్టులతో పాటు సాగునీటి ప్రాజెక్టులపైనా దృష్టిపెట్టాం. ఉత్తరాంధ్రలో ఏ ప్రాజెక్టును ఎప్పటికల్లా పూర్తి చేయాలో ఇరిగేషన్ క్యాలెండర్ ఇచ్చాం. మద్దువలస స్టేజ్-2 జనవరి 2027, హిరమండలం ఎత్తిపోతల పథకం ఏప్రిల్ 2027, వంశధార ఫేజ్-2 స్టేజ్-2 (హిరమండలం రిజర్వాయర్) జూలై 2027, తోటపల్లి డిస్ట్రిబ్యూటరీస్ జూలై 2027, జంఝావతి రిజర్వాయర్ ప్రాజెక్ట్ డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు చేస్తున్నాం. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నేరడి బ్యారేజ్ కు అడ్డంకులు తొలగి కేంద్రం నుంచి అనుమతులు సాధించాం. నవంబర్‌లో శంకుస్థాపన చేస్తాం. రాబోయే మూడేళ్లలో నేరేడి ప్రాజెక్టు పూర్తిచేస్తామని" ముఖ్యమంత్రి తెలిపారు.

**గొడ్డలి పార్టీతో అప్రమత్తంగా ఉండాలి..** "ప్రపంచంలో తెలుగువారు అగ్రస్థానంలో ఉండాలని, దేశంలో ఏపీ నెంబర్ వన్ స్టేట్ కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రజలాంతా ఆలోచించాలి. 23 నెలల క్రితం వరకు ఉత్తరాంధ్రలో ఏమీ లేవు. నాటి పాలనలో ఎక్కడ చూసినా ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, బెదిరింపులు, కేసులు, అరాచకాలే. అచ్చెన్నాయుడు లాంటి నేతల్ని అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్ట్ చేశారు. గడిచిన ఐదేళ్లలో ప్రజల్లో అశాంతి, అలజడి, అభద్రత నెలకొంది. ఎవరి ఆస్తి ఎప్పుడు కబ్జా చేస్తారో తెలీని పరిస్థితి. అనేక వనరులున్నప్పటికీ గొడ్డలి పార్టీతో ఉత్తరాంధ్ర అభివృద్ధికి వేటు పడింది. అన్నింటినీ సరిచేసి ఏపీకి మళ్లీ బ్రాండ్ క్రియేట్ చేశాం. గొడ్డలి పార్టీ నాయకులు కులాలు, మతాలు, ప్రాంతాలు మధ్య చిచ్చు పెడతారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారంతో వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. నేషనల్ క్రైమ్ బ్యూరో నివేదిక ప్రకారం దేశంలో ఫేక్ న్యూస్ ప్రచారం చేసే రాష్ట్రాల్లో ఏపీ 2వ స్థానంలో ఉందంటే గొడ్డలి పార్టీనే కారణం. పంపకాల్లో తేడాలు వస్తే సొంత వాళ్లను చంపేసి మళ్లీ మాపై బురద వేస్తారు. సొంత బాబాయ్ ని చంపి ఆ నేరం నాపై మోపారు. గొడ్డలి ప్లస్ అంటూ కొత్త నాటకాలతో వస్తారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఏదైనా ఒక పిలుపునిస్తే పాటించడంలో ఉత్తరాంధ్ర వాళ్లు ముందుంటారు. హుద్ హుద్ సమయంలో దీపావళి టపాసులు వద్దు అని చెపితే...చిన్న క్రాకర్ కూడా కాల్చలేదు. అదీ మీ నిబద్ధత"అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

**ప్రధాని సూచనలు పాటిద్దాం..** "యుద్ధ ప్రభావం కారణంగా ప్రధాని మోదీ చేసిన సూచనలను బాధ్యత గల పౌరులుగా అందరం పాటించి దేశానికి సహకరిద్దాం. వర్క్ ఫ్రం హోం అలవాటు చేసుకుని వీలైనంతవరకూ ఇంట్లో నుంచే పనిచేద్దాం. బంగారం కొనడం తగ్గిద్దాం. పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ లోనే ప్రయాణిద్దాం. వంట నూనెల వాడకం తగ్గిద్దాం. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిద్దాం. మేడిన్ ఆంధ్రా, మేడిన్ ఇండియా బ్రాండ్లను కొనుగోలు చేద్దాం. టూరిజం కోసం విదేశీ పర్యటనల కంటే ఏపీ లోని పర్యాటక ప్రాంతాలకు వెళ్ళాలి"అని ముఖ్యమంత్రి ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో పొదుపు చర్యల్లో భాగంగా సీఎం నాలుగు వాహనాల కాన్వాయ్ లో మాత్రమే ప్రయాణించారు. శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధి నివేదికను సీఎం చంద్రబాబు ప్రజలకు చదివి వినిపించారు. వివిధ శాఖల పనితీరును ప్రజలకు వివరించారు. నియోజకవర్గ పరిధిలోని రాజులచెరువు ఆధునీకరణకు నిధులు మంజూరు చేస్తామని, ఎన్ హెచ్ 5 నుంచి నరసన్నపేట పట్టణ పరిధిలో రూ. 15 కోట్లు వ్యయంతో రహదారి నిర్మాణం చేపడతామని, కింజరాపు ఎర్రన్నాయుడు చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తామని , శ్రీముఖ లింగం ఆలయ ఉత్సవాలను ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం తిలకించారు. అక్కడ సీతంపేట ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనులు ప్రత్యేకంగా తయారు చేసిన సవర ఆర్ట్ ఓవర్ కోటు ను ముఖ్యమంత్రి ధరించారు. పోలీసులు ఏర్పాటు చేసిన హెల్మెట్ బ్యాంక్ ను చూసి సీఎం అభినందించారు. హెల్మెట్ ధరించి అక్కడే ఉన్న బుల్లెట్ వాహనం అధిరోహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మోపిదేవికి గ్రామస్తులు సహకరించాలి..



**మోపిదేవి,కలంకౌంటర్ :** స్వచ్ఛ మోపిదేవి కార్యక్రమానికి గ్రామస్తులు సహకరించాలని తాహాశీల్దార్, మోపిదేవి పంచాయతీ ప్రత్యేక అధికారి ముప్పిరిశెట్టి హరనాథ్ కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మోపిదేవి ప్రధాన సెంటర్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య పనులను ఎండిఓ జంగం స్వర్ణ భారతితో కలిసి హరనాథ్ పర్యవేక్షించారు. ప్రధాన రహదారికి ఇరువైపులా గల షాపుల యజమానులకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ముందుకు సాగారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పార్కింగ్ ప్రదేశంలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా తాశీల్దార్ హరనాథ్ మాట్లాడుతూ, స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తితో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మోపిదేవిలో స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ మోపిదేవి కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులకు ప్రేరణ కలిగే విధంగా మోపిదేవిని తీర్చిదిద్దడానికి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో స్వచ్ఛ మోపిదేవి కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలకు గ్రామస్తులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. గ్రామస్తులు తమ గృహాలలోని, దుకాణాలలోని చెత్తను పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది వచ్చినప్పుడు వాహనాలకు అందజేయాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పెదప్రోలు పిఏసిఎస్ చైర్మన్ నాదెళ్ల శరత్చంద్ర ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఆర్ గంగాధర్, ఆర్ఐ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణన గడువులోపు పూర్తి చేయండి

-ఇంచార్జి కమిషనర్ శారదా దేవి.



**తిరుపతి,కలంకౌంటర్ :** జననగణన 2027 ను గడువు లోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి అధికారులు, సిబ్బందికి సూచించారు. జనన గణన 2027 లో బాగంగా ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరించే విధానాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన గణన సమాచార సేకరణ ఆలస్యం అవుతోందని తెలిపారు. జననగనణ చేసేందుకు 625 మంది ఎన్యుమరేటర్లు, 71 మంది సూపర్ వైజర్లు, 21 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారని వారందరికీ టార్గెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అయినా ఎందుకు ఆలస్యం అవుతోందని ప్రశ్నించారు. ఇది ఏమైనా మీకు ఇచ్చిన గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ జననగణన లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, మోహన్, తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో మరోసారి ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఘనత

- ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు దక్కించుకున్న ఏఐ విద్యార్థినులు



**కందుకూరు,కలంకౌంటర్ :** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల మరోసారి తన అకాడెమిక్ ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకుంది. కళాశాలలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన 2వ సంవత్సరం విద్యార్థినులు సాయిశ్రీ, హాసిని, మౌనికలు దేశంలో ప్రతిష్టాత్మక సాంకేతిక పరిశోధనా కేంద్రంగా పేరుగాంచిన ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్ పరిధిలోని అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వహిస్తున్న సమ్మర్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ 2026 మే 18 నుంచి ఆగస్టు 15 వరకు జరగనున్న ఈ ఇంటర్న్‌షిప్‌కు సంబంధించి సంస్థ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ వి. శివరామన్ అధికారిక ధృవీకరణ మెయిల్ పంపించారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ టి.వి.ఎల్.ఎన్. రావు సూచనతో ఈ అవకాశాలు విద్యార్థులకు లభించడం విశేషంగా నిలిచింది. ఈ ఇంటర్న్‌షిప్‌లో భాగంగా విద్యార్థినులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్, ఇండస్ట్రీ ప్రాజెక్టులు వంటి అత్యాధునిక రంగాల్లో ప్రత్యక్ష శిక్షణ పొందనున్నారు. జాతీయ స్థాయి పరిశోధనా వాతావరణంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించే అరుదైన అవకాశం దక్కడం చాలా సంతోషమని డాక్టర్ విజయ్ శ్రీనివాస్ ఆనందం వ్యక్తం చేశాయి.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం కళాశాలలో ఏఐ, మెషీన్ లెర్నింగ్, డేటా సైన్స్, డిజిటల్ టెక్నాలజీస్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాలపై ప్రత్యేక ల్యాబ్‌లు, ఇండస్ట్రీ ఓరియెంటెడ్ ట్రైనింగ్, సీ.ఆర్.టి. కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను గ్లోబల్ కెరీర్ అవకాశాలకు సిద్ధం చేయడమే కళాశాల లక్ష్యమని ఆర్ అండ్ డీ డీన్ డాక్టర్ ముప్పా లక్ష్మణరావు తెలిపారు.విద్యార్థినుల ఈ విజయంపై వైస్ ప్రిన్సిపాల్ వి. హరిబాబు, వివిధ విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## నేడు "తాలీమ్-ఏ-హునర్" పథకం అడ్మిషన్లకు ప్రవేశపరీక్ష

- మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య
- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశం
- అభ్యర్థులకు "ఆల్ ది బెస్ట్" చెప్పిన మంత్రి ఫరూక్

**అమరావతి,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వక్ఫ్ బోర్డు ద్వారా "తాలీమ్-ఏ-హునర్" పథకం కింద ప్రతిభావంతులైన పేద ముస్లిం విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ రెసిడెన్షియల్ ఇంటర్ విద్య అడ్మిషన్ల కోసం ఈనెల 17 వ తేదీ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పగడ్బందీగా పరీక్షను నిర్వహించాలని శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఆదేశించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న (బిపిఎల్ ) ముస్లిం కుటుంబాలలోని పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతిభావంతులైన విద్యార్థులకు రాష్ట్రం లోని అగ్రశ్రేణి కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందించడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందేనని ఫరూక్ పేర్కొన్నారు. ప్రతిభావంతులైన అర్హులను ఎంపిక చేసేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ, అవకతవకలు లేకుండా, ఎలాంటి ఫిర్యాదులు లేకుండా, పరీక్షను నిష్పక్షపాతంగా, విజయవంతంగా జరిగేలా చూడాలని అధికార యంత్రంగాన్ని మంత్రి ఆదేశించారు.ప్రవేశ పరీక్ష నిర్వహణ విషయంలో సిబ్బందిలో ఎవరైనా నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే, క్రమశిక్షణా చర్యలతో పాటు క్రిమినల్ ప్రాసిక్యూషన్ కూడా ఎదుర్కోవలసి వస్తుందని మంత్రి ఫరూక్ హెచ్చరించారు. పేద ముస్లిం కుటుంబాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి ఇంటర్ రెసిడెన్షియల్ విద్యను అందించడం ద్వారా నీట్, ఐఐటీ, జేఈఈ, ఎంసెట్ తదితర పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చేయవచ్చునని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. తద్వారా పేద,మధ్య తరగతి ముస్లిం కుటుంబాలలోని విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉన్నత విద్యారంగం లోని వివిధ విభాగాల్లో శాస్త్రవేత్తలుగా, వివిధ విభాగాల్లో పలు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందేలా ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఫరూక్ కోరారు. లిరాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ప్రవేశ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లను అత్యంత సమర్థవంతంగా చేసి పర్యవేక్షించాలని మంత్రి ఫరూక్ కోరారు. పరీక్ష రాసే అభ్యర్థులకు "అల్ ది బెస్ట్" చెప్పారు."తాలీమ్-ఏ-హునర్" పథకాన్ని రూపొందించి అమలుచేయుటకు ముందుకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను మంత్రి ఫరూక్ అభినందించారు.ఈ మంచి పథకానికి పూర్తి సహకారాన్ని అందించాలని వక్ఫ్ సంస్థల ముతవల్లీలు, మేనేజ్ మెంట్ కమిటీలను మంత్రి ఫరూక్ కోరారు.



## ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా మీ కోసం

- వసుధ. జి క్లినికల్ న్యూట్రిషనిస్ట్ సర్టిఫైడ్ డయాబెటిస్ ఎడ్యుకేటర్



హైపర్‌టెన్షన్ ఒక నిశ్శబ్ద హంతకుడు. ఇది లక్షణాలు లేకుండానే శరీరాన్ని దెబ్బతీస్తుంది. రక్తపోటు అధికంగా ఉండటం గుండెకు ప్రమాదకరం. స్ట్రోక్ మరియు కిడ్నీ సమస్యలకు దారితీస్తుంది. అధిక ఉప్పు తీసుకోవడం ప్రధాన కారణం. రోజుకు 5 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తీసుకోకూడదు. ప్యాకేజ్డ్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించాలి. పొటాషియం ఉన్న ఆహారం తీసుకోవాలి. బనానా, కొబ్బరి నీరు ఉపయోగకరమైనవి. పచ్చి కూరగాయలు మరియు పండ్లు ఎక్కువగా తినాలి. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలి. ఓట్స్, గోధుమలు, బ్రౌన్ రైస్ మంచివి. హెల్తీ ఫ్యాట్స్ గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయి. బాదం, వాల్‌నట్స్ తీసుకోవాలి. రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. యోగ మరియు ధ్యానం ఒత్తిడిని తగ్గిస్తాయి. తగినంత నిద్ర చాలా అవసరం. నిత్యం బీపీ చెక్ చేయించుకోవాలి. ఆహారం మరియు జీవనశైలి మార్పులతో నియంత్రణ సాధ్యం. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.

## ఏకగ్రీవమైన ఐక్య కార్యాచరణ కమిటీ ఎన్నిక



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ఉద్యోగులు ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం ఐక్య కార్యాచరణ కమిటీ ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బంటుమిల్లి పట్టణంలోనిపెన్షనర్స్ అసోసియేషన్ హాల్లో నూతన జేఏసి కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. జేఏసీ నూతన చైర్మన్గా ఎం ఏసుదాస్ వైస్ చైర్మన్ గా పిబి ఫణికుమార్ వైవి ప్రసాద్ రావు వివి సుబ్బారావు సిహెచ్ సాంబశివరావు సంయుక్త కార్యదర్శిగా ఏ అశోక్ కుమార్ బి రాజారావు సిహెచ్ గంగజాలరావు కోశాధికారిగా ఎం శేషారావు ఈసీ మెంబర్లుగా కేవీకేఎన్ మల్లేశ్వరరావు, కే నారాయణరావు, ఏ నాగేశ్వరరావు ,ఏ భాస్కరరావు సింహాద్రి అప్పారావు ఎన్నికయ్యారు ఎన్నికల పరిశీలకులుగా కృష్ణాజిల్లా జేఏసీ కార్యదర్శి యు వి కృష్ణమూర్తి వ్యవహరించారు.





రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ కుమారుడు ఫిరోజ్ నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదిన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ చేసిన దృశ్యం

-నంద్యాల,కలంకౌంటర్ :

# మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు

- అభిమానుల కోలాహలం నడుమ కేక్ కటింగ్, ఘన సన్మానాలు,. 
- అధికారులు, వీఐపీ లతో నివాసం లో సందడి. 
- కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరణ చేసిన మాజీ మంత్రి టీజీ వెంకటేష్, రాష్ట్ర మంత్రి టీజీ భరత్ 
- ఆవిష్కరణ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్ధా సూర్య ప్రకాశరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామక్రిష్ణ,విలాస్ తదితరులు.









**కర్నూలు,కలంకౌంటర్ :** మహాసభఅధ్యక్షులు ఇల్లూరి లక్ష్మయ్య,గౌరవాధ్యక్షులు సి హెచ్ ఆర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరి రంగనాథ్, మహాసభ బిల్డింగ్ కమిటీ చైర్మన్ పెనుగొండ సుబ్బరాయుడు,వాసవి సత్ర సముదాయము జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, చక్కా చెన్న కేశవరావు,మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని ప్రధాన కార్యదర్శి అన్నం సాయి సునీత తదితరులు మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని ఆద్వర్యంలోకర్నూలు టీజీ వెంకటేష్ నివాసం నుంచి తిరుమల కి 10 వేలు కిలోలు కూరగాయలు పంపారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ తరపున ఇరుకుల్ల రామకృష్ణ, అన్నం సాయి సునీత ఆధ్వర్యంలో భారీ గజమాల వేసి, కరెన్సీ నోట్లతో దండ,టోపీ ఆకర్షణగా నిలిచాయి.. రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు తరలి వచ్చి టీజీ వెంకటేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ను అభినందించిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్, టీజీ వెంకటేష్, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్ధా సూర్య ప్రకాశరావు, ఇరుకుల్ల రామకృష్ణ, మాటూరి రంగనాథ్, సి హెచ్ ఆర్, అతిరథ మహారథులు.










# మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు దృశ్యాలు





















Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com

# మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదినోత్సవ వేడుకలు దృశ్యాలు













